జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 19 | జులై | 2025 ◆ పేజీలు : 4



# సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ప్రవహిస్తున్న నీటికి గంగమ్మ పూజ చేసిన ఎమ్మెల్యే



- మంత్రి తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం

**పెనుబల్లి, జూలై 18 (ప్రజాజ్యోతి ):** పెనుబల్లి మండలం కేంద్రంలోని గ్రామ శివారులోని ఎన్ఎస్పీ కాల్వ వద్ద శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ప్రవహిస్తున్న గోదావరి, కృష్ణ జలాల అనుసంధానం నీటిని రైతు సోదరులతో కలిసి

మిగతా 2 లో...



## స్థానిక సంస్థల ఎన్నికల్లో
# కాంగ్రెస్ సత్తా చాటుదాం

- రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- అన్ని ప్రాంతాల్లో అత్యధిక స్థానాలను గెలిపించుకుందామని పిలుపు
- కొత్తగూడెం నియోజకవర్గంలో నాలుగు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశాల నిర్వహణ
- కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం ఇన్ చార్జ్ గా ఎంపీ రఘురాం రెడ్డి నియామకం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెం లోని విద్యానగర్ కాలనీ లో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి,సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి,పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరై మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజక వర్గ ఇన్ చార్జ్ గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించగా కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరించండి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల

మిగతా 2 లో...



## మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా
# ప్రభుత్వ చేయూత

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- అన్ని పథకాలు మహిళల పేరునే ఏ పథకమైన మహాలక్ష్మల చేతుల్లోనే
- సంక్షేమ కార్యక్రమాలు ఆపే ప్రసక్తే లేదు
- ఖమ్మం నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్న మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకునేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంత్రి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, శుక్రవారం స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో చేపడుతున్న అన్ని పథకాలు మహిళల పేరునే అని, ఏ పథకమైన మహాలక్ష్మల చేతుల్లోనే అని అన్నారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, మొదటి సంవత్సరం 21 వేల కోట్లు అందించామని, రెండో సంవత్సరం ఇప్పటికే 6 వేల కోట్లు మహిళలకు అందించినట్లు తెలిపారు. మహిళల రుణాల రికవరీ 99 శాతం, కొన్నిచోట్ల

మిగతా 2 లో...

# చిక్కినకాడికి పంచాయతీ నిధులు స్వాహా



- అధికారులకు తెలియకుండా నిధులు దారి మళ్లించిన పంచాయతీ కార్యదర్శి
- కార్యదర్శి చేతివాటానికి 'డిజిటల్ కీ' ఆజ్యం

**బోనకల్, జూలై18, (ప్రజాజ్యోతి ):** మేజర్ పంచాయతీ అయిన రావినూతల గ్రామ పంచాయతీ బోనకల్ మండలానికి కూత వేటు దూరంలో ఉంది,రావినూతల గ్రామ జనాభా ఆరువేలకు పైగానే ఉంటుంది,రావినూతల గ్రామ పంచాయతీ నిధులు గోల్ మాల్ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే గతంలో రావినూతల గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన వెంకటరమణ విధుల్లో

మిగతా 2 లో...

# యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

- నమ్మశక్యం కాని ఫలితం
- ట్యూమర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- యశోద హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ కె.ఎస్ కిరణ్ కుమార్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయంలో ఉన్న మహిళను కాపాడినట్లు సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ కె.యస్. కిరణ్ కుమార్ తెలిపారు.మెడ వెనుక భాగంలో ఏర్పడిన అరుదైన ట్యూమర్ ను మైక్రో సర్జరీ ద్వారా

మిగతా 2 లో...

## చిక్కనకాడికి పంచాయతీ నిధులు స్వాహా

(మొదటి పేజీ తరువాయి...)

అలసత్వం ప్రదర్శిస్తూ 15వ ఆర్థిక సంఘం నిధులను అప్పటి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి భాతిక సురేష్ అనుమతి లేకుండా దుర్వినియోగం పాల్పడినట్లు తెలుస్తోంది,గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండల పంచాయతీ అధికారి పి సుబ్రహ్మణ్య శాస్త్రి చేపట్టిన విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి.గ్రామపంచాయతీల్లో గత 18నెలలుగా సర్పంచులు లేకపోవడం,ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది,ఆప్రత్యేక అధికారులు పాలన వారికీ మూడుపువ్వులు ఆరు కాయలుగా కొనసాగింది,పంచాయతీలకు సంబంధించిన ఎలాంటి ఖర్చు చేయాలన్నా ప్రత్యేక అధికారి,మండల పంచాయతీ అధికారి లు అనుమతి తప్పనిసరి అని తెలిసిన మొదటి లాగిన్ పంచాయతీ కార్యదర్శి మొబైల్ ఫోన్ నుండి వచ్చిన ఓటీపీ,అలాగే రెండవ లాగిన్ పంచాయతీ ప్రత్యేక అధికారి మొబైల్ ఫోన్కు వచ్చిన ఓటీపీని ఆధారంగా చేసుకుని పిఎఫ్ఎంఎస్ నిధులకు సంబంధించిన చెక్కులను దారి మళ్లించి తన ఇష్టానుసారంగా ఉద్దేశపూర్వకంగానే దుర్వినియోగానికి పాల్పడినట్లు తెలుస్తోంది.ఈ నిధుల దుర్వినియోగంపై కార్యదర్శిపై విచరణ నిమిత్తం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని మండల పంచాయతీ అధికారి తెలిపారు.

**అధికారుల చేతికే ‘డిజిటల్ కీ’..**

గతంలో జీపీ నిధులు డ్రా చేయాలంటే సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ఓటీపీ వచ్చేది. ఇప్పుడు కాస్త ఓటీపీలకు అధికారుల మొబైల్ నెంబర్ ఇవ్వడం చర్చనీయంశంగా మారింది. అధికారుల చేతివాటానికి ‘డిజిటల్ కీ’ ఆజ్యం పోసినట్లైంది. వివిధ రకాల వర్క్స్ పేరు మీద అడ్డగోలుగా నిధులు డ్రా చేసి రూ.లక్షలు దండుకున్నట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్క ఓటీపీతో పీఎఫ్ఎంఎస్ నిధులను రూ.లక్షల్లో డ్రా చేయొచ్చు.ఈ లాజిక్ తో సెక్రెటరీ,ప్రత్యేక అధికారులు ఇద్దరు మొబైళ్లకు ఓటీపీ వచ్చే విధంగా ఏర్పాటు చేసుకుని ఈ నిధులకు నకిలీ బిల్లులు పెట్టి అప్పనంగా మింగేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.పంచాయతీ కార్యదర్శి నిధుల దుర్వినియోగంపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోనున్నారో వేచి చూడాల్సిందే!

## యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

(మొదటి పేజీ తరువాయి...)

తొలగించి రోగిని ప్రాణాపాయం నుంచి కాపాడడం జరిగిందని తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అరుణ తూడి అనే 44 సంవత్సరాలు మహిళకు నెల రోజులుగా ఆకస్మికంగా మెడ ఎడమ భాగంలో వాపు , రెండు కాళ్ళ నొప్పి, చేతులలో పట్టు కోల్పోవటం,తలనొప్పి,వాంతులుఆకలి కోల్పోవటం వంటి లక్షణాలతో రావటం జరిగిందని,ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎం ఆర్ ఐ తో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించమని, ట్యూబ్ ఆకారంలో ఉన్న కనితి ని గుర్తించడం జరిగిందన్నారు. ఇది చాలా అరుదైన ప్రమాదకరమైన ట్యూమర్ అని ,ఇది మెదడును ఒత్తిడికి గురి చేస్తు,ఇంకా ఎడమ కరోటిడ్ స్పేస్ లోకి విస్తరించి అంతర్గత వెర్టిబ్రల్ ఆర్టరీలపై ఒత్తిడి పెంచుతుందని,దీన్ని శ్వానోమా గా నిర్ధారించటం జరిగిందన్నారు.వైద్య బృందం రెండు దశల శస్త్ర చికిత్సలో భాగంగా మొదటి దశలో మెడ ముందు భాగం నుంచి ప్రవేశించి, అంతర్గత కరోటిడ్ ఆర్టరీని ట్యూమర్ నుండి వేరు చేయడం జరిగిందని వివరించారు.రెండవ దశలో, రోగిని వెనక్కు తిప్పి (ప్రమ్ పొజిషన్లో) మెడ వెనుక భాగం ద్వారా శస్త్ర చికిత్స చేసి, సి1 ఆర్చ్ను అతి జాగ్రత్తగా వెర్టిబ్రల్ ఆర్టరీకు అంటుకున్న ట్యూమర్ ను వేరుచేసి పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. ఈ క్లిష్టమైన ట్యూమర్ ను తొలగించడానికి అత్యాధునిక కలర్ డాప్లర్ ఇంట్రా ఆపరేటివ్, యం.ఆర్.ఐ.ని ఉపయోగించటం జరిగిందన్నారు.శస్త్ర చికిత్స సమయంలో న్యూరోమానిటరింగ్ ను ఉపయోగించి నరానికి సంబంధిత పర్యవేక్షణను నిర్వహించామని, శస్త్ర చికిత్స అనంతరం రోగికి ఎడమచేతిలో నొప్పి తగ్గిందని, పట్టుదల మెరుగుపడిందని, కొత్తగా ఎలాంటి నర సంబంధిత లోపాలు కనిపించలేదని వెల్లడించారు.పేషంటు 5 నెలల తరువాత పూర్తిగా కోలుకొని సాధారణ జీవితం గడుపుతోందని,ట్యూమర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్ను సంప్రదించి తగిన చికిత్సలు ఉండాలని సూచించారు.ఈ విజయవంతమైన శస్త్ర చికిత్సకు సహకరించిన వైద్య బృందాన్ని యశోదా హాస్పిటల్స్ యాజమాన్యం అభినందించిందని డాక్టర్ కె .ఎస్ .కిరణ్ కుమార్ తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ ఏజీఎం చంద్రశేఖర్,బాధితురాలు అరుణ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం

(మొదటి పేజీ తరువాయి...)

చేస్తోందని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ,మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,సబ్సిడీ గ్యాస్,ఇందిరమ్మ ఇళ్లు,కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలు, అనేక సంక్షేమ పథకాలను అమలు పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా..ఇలా మన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు.ఖజానాను లూటీ చేసిన గత ప్రభుత్వం పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని,కుంగిన కాళేశ్వరం, దరిద్రపు ధరణి పేరిట ప్రజల సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజక వర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని వివరించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ ను అమలు చేసి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చామని రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ ఉందని.. మన సత్తాను చాటి చెబుదామని పిలుపునిచ్చారు.ఈ సమావేశాల్లో తూము చౌదరి,పెద్దబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న,మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.రజాక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కునేలా ప్రభుత్వ చేయూత

(మొదటి పేజీ తరువాయి...)

100 శాతం ఉందన్నారు. జిల్లాలో 2 లక్షల మంది మహిళలు ఉంటే,స్వయం సహాయక సంఘాల్లో 40 వేల మంది మాత్రమే సభ్యులున్నారని, సంఘాల్లో నమోదు కాని వారందరూ వెంటనే నమోదు అవ్వాలని అన్నారు.రాష్ట్రంలో 22 వేల 5 వందల కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని,అర్హులకు ముందుగా మొదటి విడతలో అందజేస్తామన్నారు.నియోజకవర్గానికి 3500 ఇండ్లు మొదటి విడతలో వచ్చినట్లు,గుడిసెల్లో ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇచ్చి అందజేస్తామన్నారు.కొత్త రేషన్ కార్డుల జారీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,లోన్లు,ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని ఆపే ప్రసక్తే లేదని, ఈ కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ అని అన్నారు.వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. నగర పరిధిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలం తో వెలుగుమట్ల అర్బన్ పార్క్ జిల్లాకు ఒక మంచి ఆస్తి అని అన్నారు.భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చేసి,ప్రజలు ఒక గంట పార్క్ కు వచ్చి, వాకింగ్ చేస్తే, అన్ని బాధలు మర్చిపోయి, ఆహ్లాదంగా గడిపేలా చర్యలు చేపడతామన్నారు.ఫెన్సింగ్ చేసి,జంతువుల తెచ్చి,పిల్లల ఆట వస్తువుల ఏర్పాటు,ఒకదాని వెంట ఒకటి అన్ని సౌకర్యాలు కల్పించి భవిష్యత్తులో బ్రహ్మండమైన పార్క్ గా,హైదరాబాద్ లోని నెహ్రూ జులాజికల్ పార్క్ కు ప్రజలు వచ్చినట్లు, అర్బన్ పార్క్ ను తీర్చిదిద్దుతామన్నారు.ఖిల్లా రోప్ వే పనులు చేపట్టి,టూరిజం,మునిసిపల్ శాఖల సహకారంతో అభివృద్ధి చేస్తామని,ఖమ్మం ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించేలా పరిస్థితులు సృష్టిస్తామని అన్నారు. ఖమ్మం పచ్చగా, పరిశుభ్రంగా, ఆనందంగా ఉండేలా అన్ని చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.మహిళల సాధికారతకు ప్రభుత్వం సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా స్వయం సహాయక సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కొట్టించి,వారికి 5.6 కోట్ల రూపాయలు, వడ్డీ లేని రుణాలు అందించి,అంచెలంచెలుగా మహిళల ఆర్థిక అభివృద్ధి కి చర్యలు చేపట్టిందన్నారు.జిల్లాలో 9 వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉండి, రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉన్నామని, ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 2700 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ప్రమాద భీమా, లోన్ భీమా, జిల్లాలో 20 వేల కొత్త రేషన్ కార్డులు, 60 వేల కొత్త సభ్యుల చేర్పు, ఒక్కో సభ్యునికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 3వేల నూతన రేషన్ కార్డుల జారీ జరిగిందని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో రఘునాథపాలెం మండలానికి సంబంధించి 934 సంఘాలలోని 9340 మంది సభ్యులకు 1.18 కోట్లు,ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 2958 సంఘాలలోని 29580 మంది సభ్యులకు 2.81 కోట్లు, ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 3.99 కోట్ల వడ్డీ లేని రుణాలు, మరణించిన 15 మంది సభ్యులకు రూ. 11.76 లక్షలు లోన్ భీమా మంజూరు చేసి, సంబంధిత సంఘాలకు చెక్కులు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా,డిఆర్డీవో సన్యాసయ్య,డిఎం సివిల్ సప్లయీస్ శ్రీలత,హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్,స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ,కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు,అధికారులు,ప్రజాప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ప్రవహిస్తున్న నీటికి గంగమ్మ పూజ చేసిన ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి...)



పంట పొలాలకి విడుదల చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లిలి నియోజక వర్గ ప్రజల సీతారామ ప్రాజెక్ట్ సాకార కల నెరవేర్చిన భగీరదుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సీతారామ ప్రాజెక్ట్ నీటితో రైతుల కాళ్ళు కడుగుతాం అని మాట ఇచ్చి నెరవేర్చిన మహా నాయకుడు మంత్రి తుమ్మల నాగేశ్వరావు అని రైతులతో కలిసి తుమ్మల చిత్రపటానికి పాలు, పులాభిషేకం చేశారు. సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరించి, రైతు నీటి కష్టాలు తీరుస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి, రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు రైతుల అందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలియజేసారు. జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉండటం మన అందరి అదృష్టం అని, త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో ఎటువంటి వర్గ విబేధాలు లేకుండా కాంగ్రెస్ అభ్యర్థులను ఎన్నుకొని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు పాల్గొన్నారు.

# పోడుదారులపై అక్రమకేసులు

- అటవీ శాఖ అధికారుల తీరుపై ఎఫ్ డీవో కి పిర్యాదు




**కారేపల్లి, జులై 18 ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం మాణిక్యారం, ఎర్రబోడు ఊటవాగు ప్లాంటేషన్ పోడు వివాదంలో ఫారెస్టు అధికారులు పేదలపై దాడులు చేయటమే కాక అక్రమంగా కేసులు బనాయించారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆక్షేపించింది. దీనికి సంబంధించి శుక్రవారం ఫారెస్టు డివిజనల్ అధికారి వెంకట్‌నాయక్‌కు వ్యకాస నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఐదేండ్లుగా ప్లాంటేషన్ పోడు వివాదం నడుస్తుందని, ప్లాంటేషన్‌పోడుకు ప్రత్యామ్నాయంగా సగం పోడు భూమి ఇస్తామని ఒప్పందంతో పోడుదారులు ప్లాంటేషన్‌కు ఒప్పుకున్నారని ఎఫ్‌డీవోకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, అధ్యక్షులు మెరుగు సత్యనారాయణలు వివరించారు. ఒప్పందాన్ని అమలు చేయకుండా ప్లాంటేషన్‌పై హక్కు కల్పించకుండా పేదలను స్థానిక ఫారెస్టు అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. బుధవారం చర్చలకు పిలిచి పోడుదారులను రెచ్చగొట్టి వివాదానికి తెరలేపారన్నారు. చర్చలకు వెళ్ళిన ఘర్షణను ఆపిన నాయకులపైన కేసులు పెట్టటం ఎంతవరకు సబబు అని అన్నారు. ప్లాంటేషన్ పోడు వివాదం జఠిలం కాకుండా చూడాలని పోడుదారుల న్యాయమైన డిమాండ్‌ను అమలు చేసి అక్రమంగా పోడుదారులు, నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని వినతిలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండ బోయిన నాగేశ్వరరావు, సహాయకార్యదర్శి యర్రా శ్రీనివాసరావు, నాయకులు కే.నరేంద్ర, భూక్యా శ్రీనివాస్, ఎఫ్ఆర్సీ కమిటీ, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

- పరస పట్టాభిరామారావు



**కారేపల్లి, జూలై 18, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని పరిధిలోని ఉసిరి కాయలపల్లి గ్రామానికి చెందిన పేద విద్యార్థి ఐఐటీలో సీటు సాధిం చాడు. ఈ విషయం తెలుసుకున్న పరస ట్రస్ట్ చైర్మన్ పరస పట్టాభి రామారావు ఆ పేద విద్యార్థికి ఖర్చుల నిమిత్తం తన ట్రస్ట్ నుంచి 7వేల రూపాయలను ఆర్థిక సహాయం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి సీటు సంపాదించినందుకు కృతజ్ఞతలు, ఇంకా మరింత కష్టపడి ఐఐటీలో మెరుగైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని నీ కుటుంబానికి మీ ఊరికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన కోరారు. కష్టపడి చదివి ఉన్నత ర్యాంకులు సాధించే ప్రతి పేద విద్యార్థు లకు నా అండదండలు ఎప్పటికీ ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబల కుండా అప్రమత్తంగా ఉండండి

- కమిషనర్ నరసింహ



**సత్తుపల్లి జూలై17(ప్రజా జ్యోతి) :**సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ నరసింహ అన్నారు. శుక్రవారం మున్సిపల్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులతోటి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షా కాల సీజన్లో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల మెరుగుపరచాలని, వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తగా ఉండాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని, మున్సిపల్ సిబ్బందికి తెలియజేశారు. నీరు నిల్వ ఉండే లో లెవెల్ ప్రాంతాలను గుర్తించి,దోమల లార్వా లు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. ఖాళీ స్థలాలలో యజమానులతో మాట్లాడి శుభ్రం చేయించాలని,నోటీసులు అందజేయాలని తెలియజేశారు. మున్సిపల్ సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉంటే సీజనల్ వ్యాధులు ప్రభలవు అని, ఎప్పటికప్పుడు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి మున్సిపాలిటీ పరిశుభ్రతలో ముందు ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసిన కూసంపూడి



**సత్తుపల్లి జూలై18(ప్రజా జ్యోతి) :**బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనను సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ శుక్రవారం ఆయనను కలిసి బొకేతో స్వాగతం పలికారు. పలు సమస్యలు, రాజకీయ విషయాలపై ఆయనతో క్షుణ్ణంగా మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు బి ఆర్ ఎస్ కైవసం చేసుకోవాలని, మున్సిపాలిటీ మనమే దక్కించుకోవాలని అన్నారు. గ్రామాల్లో ,వార్డులలో కమిటీలు వేసుకొని గెలుపు దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.. పాటి అప్పారావు




**సత్తుపల్లి జూలై18(ప్రజా జ్యోతి) :**ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టి జి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు అన్నారు. శుక్రవారం సత్తుపల్లి డిపోలోని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ బాడీ సమావేశాన్ని సుధాకర్ అధ్యక్షతన జవహర్ నగర్ వడ్డెర సంక్షేమ సంఘం భవనం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు నుండి నిరంతరంగా పోరాటాలు చేస్తున్నా, సమస్యలు పరిష్కారం అవ్వటం లేదని, ఆర్టీసీ సంఘాలన్నీ ఐక్యంగా ఉండి,జేఏసీగా ఏర్పడి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందని,కానీ స్వార్థపూరిత కొన్ని కార్మిక సంఘాల వలన ఆనాడు భారత దేశంలో యుద్ధ వాతావరణం ఉండటం వలన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. అనంతరం మిగతా సంఘాలు కూడా కలుపుకొనుట కోసం మూడు సార్లు సమావేశం నిర్వహించినా ఆ సంఘాల వైఖరిలో మార్పు లేకపోవడంతో ఉన్న ఏడు సంఘాలు జేఏసీ కూడా రద్దు చేసుకోవటం జరిగిందని తెలియజేశారు. సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం పనిచేస్తుందని,రాబోవు కాలంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ జేఏసీ ఏర్పాటు కోసం మరో ప్రయత్నం చేస్తామని,ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేయాలని,ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వం ఆర్టీసీకి కొనుగోలు చేసి ఇవ్వాలని,ఆర్టీసీ ఉద్యోగులందరకు సంపూర్ణ ఉద్యోగ భద్రత ప్రకటించాలని,2017 వేతన సవరణ సంబంధించిన బకాయిలను చెల్లించాలని, 2021 వేతన సవరణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానం చేసి బకాయిలు చెల్లించాలని, 2025 పేస్కేలను వెంటనే ప్రకటించాలని, ఎస్.ఆర్.బి.ఎస్, ఎస్ బి టి సి సి ఎస్ పి ఎఫ్ లకు సంబంధించిన అన్ని బకాయలను వెంటనే చెల్లించాలని,ఆర్టీసీలో యూనియన్ కార్యకలాపాలను పునరుద్ధరించి గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహించాలని,పెంచిన పనిభారాలు తగ్గించాలని, కొత్త బస్సులు కొనుగోలు చేయాలని,ఫెయిర్ పెయిడ్ అమౌంట్ తీసుకురావాలని, డ్రైవర్లను కెఎంపిఎల్ తో రావాలని ఒత్తిడి చేయకుండా మానుకోవాలని కోరారు. అనంతరం ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం కార్యదర్శి పిల్లి రమేష్ మాట్లాడుతూ రీజియన్ వ్యాప్తంగా మూడు రోజులు డ్యూటీలను రెండు రోజులు డ్యూటీలుగా చేయడం,రెండు రోజులు డ్యూటీలను సింగల్ రోజు డ్యూటీ గా చేయడం,సరైన ఓటి టైం చెల్లించకపోవడం, సరైన టైంలో చాట్ కౌన్సిలింగ్ నిర్వహించుకోవడం వలన కార్మికులపై తీవ్రమైన పని భారం పడుతుందని యజమాన్యం ఇలాంటి చర్యలను వెంటనే మానుకోవాలని కోరారు. అనంతరం నూతనంగా కమిటీని ఎన్నుకున్నారు. డిపో గౌరవాధ్యక్షులుగా సుధాకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా డివి రావు, వైస్ ప్రెసిడెంట్ గా ఎన్ ఆర్ కృష్ణ, ప్రెసిడెంట్ గా డి కృష్ణ,డిపో కార్యదర్శిగా బి రాంబాబు, జాయింట్ కార్యదర్శిగా రాజేష్, రాంబాబు ,అసిస్టెంట్ సెక్రటరీగా నాగరాజు, జయపాల్ ,జానకి, రవికుమార్, ప్రచార కార్యదర్శిగా సుధాకర్, ముత్యం ,డిపో కోశాధికారిగా సిహెచ్ చెన్నారావు ,కమిటీ సభ్యులుగా సుమలత ,కె.వి రావు ,పద్మ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

- ఎంపీడీవో, ఎం రవీంద్ర ప్రసాద్. కాంగ్రెస్ నాయకులు భానోత్ రాములూర్తినాయక్



**కారేపల్లి, జూలై 18, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని దుబ్బ తండా గ్రామపంచాయతీలో శుక్రవారం అర్హులైన 23 మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఎంపీడీవో ఎం రవీంద్ర ప్రసాద్ స్థానిక కాంగ్రెస్ నాయకులు బానోతు రామ్మూర్తి చేతులు మీదుగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ గృహ పథకం అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరు చేస్తుంది . అందులో భాగంగానే ఈరోజు దుబ్బ తండ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి పేదలకి ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. ఇంకా అర్హులైన వారికి త్వరలో ఇండ్లు వస్తాయని వారన్నారు. ప్రభుత్వం నియమ నిబంధన ప్రకారం త్వరగా ఇల్లు నిర్మించుకొని గృహప్రవేశాలు చేయాలని వారు లబ్ధిదారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, గ్రామ పెద్దలు వివిధ రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సఫాయిల సేవలు ఆమోఘం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మున్సిపాలిటీ 100 రోజుల ప్రణాళికలో భాగంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటారు. అనే నినాదం తీసుకొని మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను, సైడ్ కాలువలో ఉన్న మురికిని శుభ్రపరచుట, బ్లీచింగ్ చల్లుట, దోమల మందు పిచికారి చేయుట వంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. శుక్రవారం పారిశుద్ధ్య కార్మికుల చేత మున్సిపల్ జవాన్ అహ్మద్ పాషా కేసిఆర్ టవర్ దగ్గర అన్ని బ్లాక్ లో ఉన్న చెత్తను, రోడ్డుకి ఇరువైపులు ఉన్న పిచ్చి మొక్కలను,సైడ్ కాలవల మురికిని, ప్రత్యక్ష పర్యవేక్షణలో శుభ్రపరచడం జరుగుతుంది. బ్లాక్ లలో ఉన్న చెత్త మురికి పిచ్చి మొక్కలు ఉన్నట్లయితే జవాన్ కి తెలియపరిస్తే వాటిని తొలగించడానికి పారిశుధ్య కార్మికులను పంపుతారు. ఇది గమనించి అన్ని బ్లాక్ ల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు కే బాలస్వామి, టి లక్ష్మయ్య, బి సోమమ్మ, బి ఆండాలు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన

## మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు








**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక నగరంలోని వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్కులో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురి శెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మునిసి పల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ప్రారంభోత్సవం, శంఖుస్థాపన లు చేశారు. ఇందులో వాకింగ్ ట్రాకులు,సైక్లింగ్ ట్రాక్, పిల్లల ఆట స్థలాలు,థీమాటిక్ గార్డెన్లు, విశ్రాంతి మండపాలు, చైన్ లింక్ ఫెన్సింగ్,కార్తీక వన భోజనం డైనింగ్ హాల్,పార్క్ సందర్శకుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన భోజన హాల్,కమ్యూనిటీ కిచెన్ సమూహ సమావేశాలు, సామాజిక కార్యక్రమాల కోసం నూతనంగా నిర్మించిన వంటగది, అటవీ మంటలు, ఇతర అవసరాల కోసం వినియోగించేందుకు ట్రాక్టర్ విత్ వాటర్ టాంకర్, బ్యాటరీ ద్వారా నడిచే చెత్త తొలగింపు వాహనం,పార్క్ పరిసరాల్లో పరిశుభ్రత కోసం మున్సిపాలిటీ అందించిన ప్రత్యేక వాహనంలు ఉన్నాయి.ఈ అభివృద్ధి పనులు హరిత నిధి,మున్సిపల్ నిధులతో చేపట్టబడుతున్నాయి. మంత్రి తుమ్మల మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఖమ్మం నగరం నగర హరితవనం అభివృద్ధి, పరిశుభ్రతలో ఆదర్శ నగరంగా ఎదుగుతోందన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, నగరాల్లో హరిత వృద్ధి వాతావరణ నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా,ప్రజారోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రతి మొక్క కూడా భవిష్యత్ తరాలకు ఆశగా నిలుస్తుందన్నారు. 'ఒక మొక్క అమ్మ పేరు మీద' కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు తమ తల్లి జ్ఞాపకార్థంగా ఒక మొక్కను నాటాలని, దాన్ని సంరక్షించాలని అన్నారు. వన మహోత్సవం క్రింద నాటిన మొక్కలను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల చురుకైన భాగస్వామ్యం ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేస్తోందని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా "ఒక మొక్క అమ్మ పేరు మీద" అనే అంశంపై భారీ స్థాయిలో వృక్షార్చన కార్యక్రమం నిర్వహించబడింది. మంత్రి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమిష నర్ అభిషేక్ అగస్త్య, డీఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా అధికారులు, ఎఫ్‌డిఓ మంజుల, డిప్యూటీ మేయ ర్ ఫాతిమా జోహారా,మునిసిపల్ కార్పొ రేషన్ కార్పొరేటర్లు, అటవీ శాఖ అధికా రులు, సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

- పాలిటెక్నిక్ ఫీజులు పెంచొద్దు.
- కళాశాల వద్ద బస్టాప్ ఏర్పాటు చేయాలి.
- ఎస్ ఎఫ్ ఐ నూతన మండల కమిటీ ఎన్నిక.
- ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు సుధాకర్

**పాలేరు జూలై18 ప్రజా జ్యోతి :** కళాశాలలో పాఠశాలల్లో కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని పాలిటెక్నిక్ ఫీజును ఫీజులను పెంచొద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాలను పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లా డుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆర్టీసీ బస్సు లు నిలుపుటం లేదని దీంతో విద్యార్థులు సుమారు 1 కిలోమీటర్ నడిచి వెళ్లి బస్సు ఎక్కవలసి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కళా శాల వద్ద బస్సులను నిలిపేలా చూడాలని, లేదంటే విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందో ళనలు చేస్తామన్నారు, పాలిటెక్నిక్ ఫీజులు 161 శాతం పెంచి పేద విద్యార్థి తల్లిదం డ్రులపై ఆర్థిక భారం మోపి, విద్యార్థులను ప్రభుత్వం విద్య నుండి దూరం చేస్తుందని విమర్శించారు.కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వాలు మారుతున్న గాని ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడి విధానం మారడం లేదని, వెంటనే ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రతి తరగతి గదికి ఉపాధ్యాయుని నియమించాలని, పెండింగ్ లో ఉన్న రూం. 8000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.




### ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ ఎన్నిక

అధ్యక్ష కార్యదర్శులుగా ఉమేష్, జ్ఞానేశ్వర్.సహాయ కార్యదర్శి. మణికంఠ, కన్వీనర్ కో కన్వీనర్: కోమలి , అస్మా కమిటీ సభ్యులు వేణు, విశ్వతేజ, అజయ్ ,రాము మనికంట ,శ్యామ్ ,మహేష్ బాబు, కోషిని ,స్రవంతి, కీర్తన, ప్రియాంక , భార్గవి 21 మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాలేరు డివిజన్ అధ్యక్షుడు గాదె వరుణ్ కుమార్, మండల ఎస్ఎఫ్ఐ నాయకులు వినయ్, విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా వినియోగంతో రైతులకు మేలు

- అగ్రికల్చర్ మండల అధికారి రామడుగు వాణి

**పాలేరు జూలై18 ప్రజా జ్యోతి :** నానో యూరియా వినియోగంతో పంటలు అధిక దిగుబడి వస్తుందని, తద్వారా రైతులకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయ శాఖాధికారి రామడుగు వాణి తెలిపారు. కూసుమంచి మండలంలోని గోపాలరావుపేట గ్రామంలో సునీల్ అనే రైతు పత్తి వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం డ్రోన్ తో నానో యూరియా పిచికారి చేస్తుండగా అగ్రికల్చర్ అధికారులు క్షేత్ర ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఏవో వాణి మాట్లాడుతూ సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు. సాధారణంగా యూరియాలో నత్రజని వినియోగం సామర్థ్యం 30 నుండి 40% ఉంటుందన్నారు. నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85% వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని , ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని , విచక్షణ రహితంగా పురుగుమందులు ఎరువులు వాడకుండా తగినంత మోతాదులో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటూరి పుల్లయ్య, పెండ్ర అంజయ్య, బత్తుల కన్నయ్య, సునిల్, కొండయ్య, కూసుమంచి మండల ఏఈవోలు రవీందర్, సాయిరాం, సౌమ్య, రైతులు పాల్గొన్నారు.



## వైరా నియోజకవర్గ సమస్యలపై కేటీఆర్ కు వినతి

- ఎస్.కె గౌసుద్దీన్

**కారేపల్లి, జూలై 18, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే గౌస్ ఉద్దీన్ శుక్రవారం ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు వైరా నియోజకవర్గ పలు సమస్యలపై వివరించారు. నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్నప్పటికీ గతంలో మన పార్టీలో కొంతమంది మదన్ లాల్ కు వ్యతిరేకంగా పనిచేసే మదన్లాన్ని ఓడించడంలో అహర్నిశలు కష్టపడ్డారని గౌసుద్దీన్ కేటీఆర్ కు వివరించారు. వైరా నియోజకవర్గంలో మదన్లాల్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి కార్యకర్తలను తన ఎన్నంటే ఉంటూ సేవలు అందించారు. వైరా నియోజకవర్గంలో మదన్లాల్ కుటుంబం నుండి వైరా నియోజకవర్గ ఇన్చార్జి ఇవ్వాలని కేటీఆర్ కు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గంలో ఒక శక్తివంతమైన పార్టీ అని ఆ పార్టీ అంతే కొనసాగాలంటే మదన్లాల్ సతీమణి మంజులకు నియోజకవర్గ బాధ్యతలను అప్పజెప్పాలని ఆయన కోరారు.

